# నేడు సామూహిక మహా మండల పూజ మహోత్సవానికి స్వాములు , హిందూ భక్తజనం పాల్గొనాలి

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని ప్రసన్నాంజనేయ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నేడు ( 27 శనివారం) జరుపబడే సామూహిక మహా మండల పూజ మహోత్సవానికి మంచిర్యాల, పరిసపు ప్రాంత అయ్యప్ప మాల ధరించిన అమ్మవారి మాల ధరించిన స్వాములు , హిందూ భక్తజనం అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు .ఈ మహా మండల పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు తీసుకొని ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు పొందగలరని తెలిపారు .



ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 27-12-2025 | పేజీలు: 16


# నువ్వు గెలిచేందుకు పెట్టుబడి పెట్టాం.. మేం చెప్పినట్లే వినాలి..




నువ్వు గెలిచేందుకు పెట్టుబడి పెట్టాం.. మేం చెప్పినట్లే వినాలి.. కొందరు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు రియల్టర్ల చేతిలో కీలు బొమ్మలుగా మారినట్లు తెలుస్తున్నది. సర్పంచ్‌లుగా గెలిపించేందుకు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టామని, తాము చెప్పినట్లే వినాలంటూ బడా లీడర్లు, వ్యాపారులు హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తుండగా, సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది.

**కొందరు రియల్టర్లు, వ్యాపారులు, బడా లీడర్ల హుకుం ఏం చేయాలో పోలుపోక మధనపడుతున్న కొందరు సర్పంచ్‌లు**

మంచిర్యాల,: కొందరు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు రియల్టర్ల చేతిలో కీలు బొమ్మలుగా మారినట్లు తెలుస్తున్నది. సర్పంచ్‌లుగా గెలిపించేందుకు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టామని, తాము చెప్పినట్లే వినాలంటూ బడా లీడర్లు, వ్యాపారులు హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తుండగా, సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది.

**పెత్తనమంతా రియల్టర్లదే..**

గ్రామ పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. దీంతో ఎన్నికల్లో సర్పంచ్‌లుగా గెలిచిన అభ్యర్థులకు కొత్త టెన్షన్ మొదలైంది. ఎన్నికల సందర్భంగా గ్రామస్తులకు చేసిన వాగ్దానాలు, ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఏం చేయాలన్న విశ్లేషణలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే అవసరమైతే పార్టీ మారేందుకు కొందరు సర్పంచ్‌లు సిద్ధం అవుతున్నారు. మా పార్టీలో చేరిన వారికి రూ.5 లక్షలు గిఫ్ట్‌గా ఇవ్వడంతోపాటు గ్రామాభివృద్ధికి రూ.20 లక్షలు ఇస్తామన్న అధికార పార్టీ ఆఫర్ ఓ వైపు ఎలాగూ ఉంది. దీంతో కొందరు కొత్త సర్పంచ్‌లు ఆ దిశగా ఆలోచనలు చేస్తుంటే.. మరికొందరు కొత్త సర్పంచ్‌లు ఏం చేయలేక మిన్నకుండిపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులుగా గెలిచిన వారిలో కొందరికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఫండింగ్ చేశారు. కొన్ని చోట్ల గ్రామాల్లోని బడా నాయకులు పెట్టుబడి పెట్టారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు.

- బడుగు బలహీన వర్గాల కోసం హక్కుల కోసం నిరంతరం ప్రజల, కర్షకుల పక్షాన పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ
- కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
- పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



# సోయా రైతులను ఆదుకోవాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరి న మంత్రి జూపల్లి
- సోయా రైతుల కష్టాలను వివ రించిన మంత్రి జూపల్లి
- నాఫెడ్ ద్వారా తక్షణమే సో యాబీన్ కొనుగోళ్లు చేపట్టాలి
- నేరడిగొండ మార్కెట్ యార్డులో రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు




2లో

# సోయా రైతులను ఆదుకోవాలి



**దిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** సోయాబీన్ సాగు చేసి ఇబ్బం దుల్లో ఉన్న రైతులకు న్యా యం చేయాలని, కేంద్ర ప్రభు త్వ రంగ సంస్థ నాఫెడ్ (%చీూఖీ జుణ%) ద్వారా తక్షణమే కొను గో ళ్లు జరిపించాలని రాష్ట్ర పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కేంద్ర మం త్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్య టనలో ఉన్న కిషన్ రెడ్డిని పెన్ గంగా గెస్ట్ హౌస్‌లోమంత్రి జూ పల్లి కలిసి రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతు లతో కలిసి వారి సమస్యలను కిషన్ రెడ్డికి వివరించారు.

**రైతుల కష్టాలను వివరించిన మంత్రి**

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్య త దెబ్బతినడంతో పాటు సో యాబీన్ రంగు మారిందని.ఇది రైతులకు మరింత శాపంగా మారిందని వివరించారు. మా ర్కెట్ యార్డుల్లో రైతులు తమ పంటను విక్రయించేందుకు రో జుల తరబడి ఎదురుచూస్తు న్నారని, కొనుగోళ్లు నిలిచి పో వడంతో గ్రామాల్లోని రైతుల ఇ ళ్ల లోనే సోయా నిల్వలు పేరు కుపోయాయని, కేంద్రం చొరవ తీసుకుంటేనే రైతులకు మద్ద తు ధర దక్కుతుంది" అని మం త్రి జూపల్లి పేర్కొన్నారు.

**నేరడిగొండ మార్కెట్ యార్డులో ఆకస్మిక తనిఖీ**

కేంద్ర మంత్రితో భేటీకి ముందు మంత్రి జూపల్లి కృష్ణారావు నేర డిగొండ మార్కెట్ యార్డును ఆ కస్మికంగా సందర్శించారు. అ క్కడ పంటతో వేచి ఉన్న రైతు లతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్ర భుత్వం చిత్తశుద్ధితో ఉందని వారికి హామీ ఇచ్చారు. సో యాబీన్ కొనుగోళ్లలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శా ఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర వ్యవసాయ శాఖకు లేఖ రాశారని మంత్రి జూపల్లి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అ న్ని ప్రయత్నాలు చేస్తున్నామ ని, కేంద్రం కూడా సానుకూలం గా స్పందించి నాఫెడ్ ద్వారా కొ నుగోళ్లు ప్రారంభించేలా చర్య లు తీసుకోవాలని ఆయన విజ్ఞ ప్తి చేశారు.

## ఆదివాసీ గిరిజనులను బెదిరి స్తూ భయాందోళనలు కలిగిస్తు న్న వారి పై చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం సమీ పంలోని మావల మండలం బట్టి సావర్గాం లోని కొమరం భీమ్ కాలనీలో గుడిసెలు వేసు కొని నివశిస్తున్న ఆదివాసి గిరి జనులను బెదిరిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని తు డుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ గోడం గణేష్ కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటన కు విచ్చేసిన కేంద్ర కోల్ అండ్ మైనింగ్ శాఖ మం త్రి గంగాపురపు కిషన్ రెడ్డి, అదిలాబాద్ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లను స్థాని క పెన్ గంగా గెస్ట్ హౌస్ లో కలి సి మెమొరాండం సమర్పించా రు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ కొ మరం భీమ్ కాలనీ ఆదివాసీ లను అవమాన పరుస్తూ కించ పరుస్తూ కులం పేరుతో దూషి స్తూ చంపి వేస్తామని రాత్రి స మయంలో కాలనీకి వచ్చి బెది రిస్తున్న కల్లెం భుమారెడ్డి ,తిప్ప నారాయణ,సురేష్ అగర్వాల్, మల్లేష్ , మరో ప్రముఖ న్యా యవాది లపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చే సి వెంటనే అరెస్టు చేసి ఆదివా సీలను రక్షిస్తూ ప్రభుత్వ భూ ములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపా రు లైనా కల్లెం భూమ రెడ్డి, తి ప్పనారాయణ, సురేష్ అగ ర్వాల్, మల్లేష్, మరో ప్రముఖ న్యాయవాదీలు కొమరం భీం కాలనీ



చుట్టు పక్కల రాత్రి కా ర్ల లోవచ్చి బహిర్భూమికి వెళు తున్న స్త్రీ పురుషులకు ఆపి గోండ లంజ లరా, లంజ కొడు కులరా మీ సంగతి చూస్తాం ఈ పక్కన భూమి మాది, ఇది కూ డా మాదే, రేపో మాపో ఇక్కడి నుంచి వెళ్లి పోవాలి లేదంటే మీ సంగతి, మీ నాయకుల సం గతి ఏదో ఒక రోజు చెప్పవలసి ఉంటుందని, మర్యాదగా గుడి సెలు ఖాళీ చేసి వెళ్ళిపొండి అంటూ బెదిరిస్తూ భయభ్రాం తులకు గురిచేస్తూ అవమాన పరుస్తూ కించపరుస్తున్నారని అన్నారు. గతంలో కూడా ఇలా గే బెదిరించారని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకి ఫిర్యాదు కూ డా చేయడం జరిగిందని, అ యినా మళ్లీ రాత్రి సమయంలో వచ్చి ఈ రకంగా బెది రిస్తున్న వీరిపైన 302, ఎస్సీ, ఎస్టీ , అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాల ని, గత 30 సంవత్సరాల నుం డి వారి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను సిబిఐ చేత పూ ర్తిస్థాయి విచారణ చేసి ప్రభు త్వ భూములను రక్షించి కొమ రం భీమ్ కాలనీ ఆదివాసులు నివసిస్తున్న ఇంటి స్థలాలకు ప ట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య, వైద్య రోడ్డు రవాణా సౌకర్యా లు కల్పించాలని,కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి, అదే విధంగా అదిలాబాద్ ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి, గోడం రేణుక ఆదివాసి మ హిళా సంఘం జిల్లా అధ్యక్షురా లు, ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సలాం వరుణ్ వి ద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కా ర్యదర్శి, గెడంవిష్ణు యువజన సంఘం జిల్లా కార్యదర్శి,కుమ్ర గోవిందరావు తదితరులు పా ల్గొన్నారు.





## ఇచ్చోడ పి హెచ్ సి సెంటర్ ను సిహెచ్ సి చేయాలి

**బోథ్ ఆసుపత్రిలో చిల్డ్రన్స్, గై న కాలజిస్ట్ డాక్టర్లను నియ మించాలి**

**నియోజకవర్గంలోని 10 మండ లాలకు అంబులెన్స్ ల ఏర్పా టు**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** దిలాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ ఆస్పత్రిలో నూతనం గా నిర్మించిన క్రిటికల్ కేర్ సెం టర్ ను ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లో తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రారంభించా రు. రూ. 23.75 కోట్లతో నిర్మిం చిన 50 పడకల క్రిటికల్ కేర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రిటికల్ కేర్ నిర్మాణం కొరకు రూ. 17 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. విద్య, వైద్యం కోసం కేసీఆర్ పెద్దపీట వేశారని అ న్నారు. అదేవిధంగా నియోజ కవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తూ ఇచ్చోడ పిహెచ్ సి సెంటర్ ను సిహెచ్ సి గా మార్చాలని, బోథ్ ఆసు పత్రి లో చిల్డ్రన్స్, గైనకాలజిస్ట్ డాక్టర్లను తక్షణమే నియమిం చాలని అన్నారు, సిరికొండ ఆ సుపత్రి భవన నిర్మాణం పూర్త యినా డాక్టర్ల నియామకం జర గలేదని, తక్షణమే డాక్టర్ల ని యామకం చేపట్టాలని అన్నా రు. ప్రతీ నియోజకవర్గంలోని 10 మండల కేంద్రాల్లో అంబు లెన్స్ లా నియామకం చేపట్టా లని, ఇచ్చోడ మండల కేంద్రం లో డయాలసిస్ కేంద్రం ఏర్పా టు చేయాలని అన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన సూర్య గూడ సర్పంచ్



**గుడి హత్నూర్, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండలం, సూర్యగూ డ గ్రామ పంచాయతి సర్పంచ్ గా గెలిచిన స్వతంత్ర అభ్యర్థి నాజియా బేగం - %ఏ/శీ% రహీం డీసీసీ అధ్యక్షులు నరేష్ జాద వ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అంబ కంటి అశోక్, తొడసం దౌలత్ రావు, బాలాజీ పటేల్ లు పాల్గొన్నా రు.

## మంత్రులను సన్మానించినబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి అధికార కార్యక్రమాలలో పాల్గొ నేందుకు విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుల ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్, మాజీ మంత్రి జోగు రామ న్న లు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక పెన్ గంగా గె స్ట్ హౌస్ లో కలిసి మాజీ మం త్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మంత్రులకు శాలువాలు కప్పి సన్మానించా రు. అనంతరం పలు సమస్య లను విన్నవించారు.

# బీజేపీ బలవంతపు చేరికలు మానుకోవాలి

**స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లో చేరిన స్వతంత్ర సర్పంచ్ భర్త**

**గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే సాధ్యం**

**కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**బజార్ హత్నూర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలం లో ని భూతాయి (బి) గ్రామ స్వ తంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స ర్పంచ్ గా గెలుపొందిన గారులే పూజ భర్త జేజే రాం, ఉప సర్పంచ్ సూర్యకాంత్ లతో పాటు యువకులు నగనాథ్ ఈర బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో స్వచ్ఛందం గా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా. సర్పంచ్ మాట్లాడుతూ.. స్వతం త్ర అభ్యర్థిగా బరిలో నిలిస్తే ప్రజల మద్దతుతో విజయం సాధించానని, తనకు బలవంతంగా బీజేపీ కండువా కప్పి విజయం బీజేపీ ఖాతాలో వేశారని అన్నారు. కానీ నేనెప్పుడూ ప్రజల మనిషిని ప్రజల కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారితో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి అభ్యర్థులను గెలిపించుకునే దమ్ము లేకనే స్వతంత్ర అభ్యర్థులను, బీఆర్ఎస్ సర్పంచులకు పాగా వేస్తున్నారని అన్నారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అనడం జాతీయ పార్టీలకు అలవాటే అన్నారు. భూతాయి బి గ్రామ అభివృద్ధి పూర్తిగా తన బాధ్యత అని, కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. వీరితో పాటు నాయకులు వికాస్ పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి మురళీ దర్ రావ్ స న్మానం



**బోథ్, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండ లం పట్నాపూర్ గ్రామపంచా యతి సర్పంచ్ గా రెండో సారి ఎన్నికైన పంద్రం సుగుణ ని శుక్ర వారం బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ముర ళిధర్ రావ్ శాలువాతో సన్మా నించారు. ఈసందర్భంగా ము రళీధర్ రావ్ మాట్లాడుతూ మ హిళలు, యువత రాజకీయా లలో రానిస్తూ రెండో సారి గెలు వడం చాలా అభినందనియమ ని, భవిష్యత్తు లో మంచి పను లు చేస్తూ గ్రామానికి మంచి పే రు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీరాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, న్యాయవాది పంద్రం శంకర్, మాజీ ఎంపిపి అప్పు కిషన్ యాదవ్, బోథ్ మండల మాజీ అధ్యక్షులు సుభాష్ సూర్య, జి ల్లా ఉపాధ్యక్షులు గడ్డం భీంరె డ్డి, జిల్లా కార్యదర్శి కొల్లూరి శేఖర్, ఉప సర్పంచ్ ఆత్రం మో హన్, తోడషం గోపాల్, నిల కాంత్ రావ్, కైలాష్, శివన్న, దే వరావు పాల్గొన్నా రు.

## ఎంపీ ని కలిసిన నార్నూర్ మం డల్ మలంగి గ్రామ సర్పంచ్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గౌరవ గోడం నగేష్ ని శుక్ర వారం నార్నూర్ మండలంలోని మలంగి గ్రామపంచాయతీ నూ తన సర్పంచ్ రాథోడ్ సక్కారాం ఆదిలాబాద్ ఎంపీ ని కలిసి స న్మానించారు. అనంతరం ఎంపీ సర్పంచ్ కి అభినందనలు తెలి యజేస్తూ శాలువాతో సన్మాని చారు. ఈ కార్యక్రమంలో వారి తో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# నేరడిగొండ ఆధార్ నమోదు కేంద్రం పునః ప్రారంభం

**నేరడిగొండ, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** గత కొన్ని నెలలుగా సాంకేతిక కారణాల రీత్యా మూతబడి ఉండడంతో మండలవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యా రు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త సాబ్లే సంతో ష్ సింగ్ కొంతమంది యువకు లతో కలిసి గత సెప్టెంబర్ నెల 17వ తేదీన మండల తహశీ ల్దార్ ఎంఏ కలీంను కలిసి విన తిపత్రం అందజేసి, ప్రజలు ఆ ధార్ కార్డును అప్డేట్ చేయాల న్నా, చిన్నపిల్లల నూతన ఆ ధార్ కార్డు నమోదు చేయాల న్నా ఇతర మండలాలకు వెళ్లా ల్సిన వస్తుందని, ఆ మండలా ల ఆధార్ సెంటర్ వారు వారి మండల ప్రజలకు ఇస్తున్న ప్రా ధాన్యత నేరడిగొండ మండల ప్రజలను పట్టించుకోకపోవడం బాధించిందని అన్నారు. వీలై నంత త్వరగా ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాల ని కోరారు. ఈ సందర్భంగా సా బ్లే సంతోష్ సింగ్ మాట్లాడు తూఎట్టకేలకు ఆధార్ సెంటర్ ప్రారంభమవ్వడం సంతోష కర మని, వినతిపత్రం ఇచ్చిన వెం టనే స్పందించిన మండల త హశీల్దార్ ఎంఏ కలీం, మీసేవ నిర్వాహకుడు సుధాకర్ లకు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.





# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిక లు

**పార్టీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించిన మాజీ ఎంపీ సో యం బాపూ రావు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో భీంపూర్ మండలం లోని వ డూర్ గ్రామానికి చెందిన పలు వురు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరా రు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వా రికీ మాజీ కేంద్ర మంత్రి వేణుగో పాల చారి, మాజీ డిసిసిబి చే ర్మెన్ అడ్డి భోజరెడ్డి, బోథ్ ని యోజక వర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ లతో కలిసి మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు పార్టీ కండువాలు వే సి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి ఇతర పార్టీ నాయకులు కార్య కర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరు తున్నారన్నారు. వచ్చే జెడ్పిటి సి, ఎంపిటిసి ఎన్నికల్లో ప్రతి ఒ క్కరు పార్టీ గెలుపు కోసం పని చేసి గ్రామాలు అభివృద్ధి చేసు కోవాలన్నారు. గ్రామం నుంచి 70 మందికి పైగా ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రె స్ పార్టీ లో చేరడం జరిగిందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రె డ్డి, వార్డు మెంబర్లు శ్రీను, వెంక టేష్, సతీష్,అఖిల్,సంజీవ్ రె డ్డి, హనుమాన్ దాస్, రామ్ రె డ్డి, నవీన్ రెడ్డి, సుభం, యాద వ్, సురేందర్ రెడ్డి, ప్రమోద్ రె డ్డి, రమేష్, భూమన్న, తదిత రులు పాల్గొన్నారు.

# కామగిరి గ్రామాభివృద్ధికి అండ గా ఉంటా: ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలంలోని కామగి రి గ్రామ అభివృద్ధి కి తన వం తుగా కృషి చేస్తానని, నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లు గ్రా మ అభివృద్ధికి నిష్పక్షపాతంగా పాటు పడాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గ్రామ స్తులు బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వ కం గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ని కలిశారు. ఈ సందర్భం గా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సాను కూలంగా స్పందించిన ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గ్రామాని కి అండగా ఉంటానని, అభివృ ద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.





## జిల్లా బిజెపి ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడికి సన్మానం

సిరికొండ, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు జ్ఞానే శ్వర్ పుష్కార్ ని స్థానిక బిజెపి నాయకులు ఘనంగా సత్క రించారు. పార్టీ కార్యక్రమాల నిమిత్తం సిరికొండ కు వచ్చిన జ్ఞానేశ్వర్ ను మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం పార్టీ కార్యకలాపాలపై, ఇటీవ ల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ మద్దతు దారు లు గెలుపు పై చర్చించారు. పా ర్టీ పటిష్టత కు నాయకులు, కా ర్యకర్తలు మరింత కృషి చేయా లని కోరారు. ఈ కార్యక్ర మం లో స్థానిక బిజెపి నాయకులు సూర్య వంశీ ప్రహ్లాద్, గోర్బండ్ బాలాజీ తదితరులు పాల్గొన్నా రు.

## జనవరి 17న ఇచ్చోడ దార్లూ మ్ లో జల్సాకు సహకరించాలి



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలి సిన మస్జిద్ కమిటీ సభ్యులు

ఇచ్చోడ, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి): ఇచ్చొడ మండల కేంద్రంలో గల దార్లూమ్ ఇనముల్ హస న్ లో జనవరి 17 వ తేదీన ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ఖా నాపూర్ నియోజకవర్గాల జ ల్సా కార్యక్రమం నిర్వహిస్తున్నా మని, దీని విజయ వంతం కొరకు సహా కరించాలని, దా ర్లూమ్ మైదానంలో మొరం వే యించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని ఇచ్చొడ మై నార్టీ మత పెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించా రు. దీనికి సానుకూలంగా స్పం దించిన ఎమ్మెల్యే అనిల్ జాద వ్ తన సొంత డబ్బులతో మొ రం వెయిస్తానని, రేపే పనుల ను ప్రారంభిస్తామని తెలిపారు. మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాబీర్ ఉన్నారు.

## నేడు ఖానాపూర్ లో అయ్యప్ప స్వామి మహా మండల పూజ

ఖానాపూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) ఖా నాపూర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లలితా పరమేశ్వరి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం పది గంటల నుంచి మహా మండల పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు అడిదల రాజన్న అశోక్ కుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు ప్రత్యేక నిర్వహించే ఈ మండల మహా పడిపూజ అయ్యప్ప స్వామి భక్తులు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం (రాజుర) సత్యం సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు వందలాది మంది అయ్యప్ప దీక్షాపరులతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొనే మండల పడిపూజ పిస్పాటి పాపారావు గురుస్వామి ఆశీస్సులతో ఆలయ అర్చకులు నర నితీష్ జగన్నాథం విజయాచార్య ఆధ్వర్యంలో చండీ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ ప్రదీప్ శర్మ భద్రాచలం గురుస్వామిచే అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్నామన్నారు అలాగే గణేష్ గురు స్వామి ఆర్మెన్గో భజన బృందం చే అయ్యప్ప నామ గేయాలాపన జరుగుతుందని అన్నారు పడిపూజ సందర్భంగా భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయంతో జిల్లా అబివృద్ధికి కృషి

ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమ న్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయ ని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్ ను ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లో తో కలిసి ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ప్రారంభించారు. రూ. 23.75 కోట్లతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ప్రారంభిం చారు, దీంతో పాటు ప్రసూతి గది,మైనర్ ఓటి, 13 పడకల ఐసోలేషన్ వార్డులను కూడా ప్రారంభించారు. అనంతరం ఆ స్పత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఖానాపూర్ ఎ మ్మెల్యే , నిర్మల్ డిసిసి అధ్యక్షు డు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు సమన్వయంతో ఆదిలాబా ద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తు న్నాయని, వ్యవసాయం, మౌ లిక సదుపాయాలు , ఉపాధి అవకాశాలు పెంచే దిశగా రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కేంద్ర ప్రభుత్వాని తో కలిసి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్య మంత్రి కేంద్రంలో అధికారంలో ఉన్న ఇతర పార్టీలతో కలిసి అ బివృద్ధికి కృషి చేయలేదని, రా ష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్నది ఏ పార్టీ ఆయిన ఒక లక్ష్యంతో ముందుకు సాగుతు న్న ఒకే ఒకరు మన ముఖ్య మంత్రి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్, బోథ్, నియోజకవర్గాల శాసన సభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్ , ఎమ్మెల్సీలు విఠల్ , కొమురయ్య, జిల్లా గ్రం ధాలయ చైర్మెన్ నర్సయ్య, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సిం గ్ రాథోడ్ , అధికారులు , వైద్యులు , సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



# పాత్రికేయుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం

ఇండ్ల స్థలాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం ఎమ్మెల్యే

నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని డీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు లేదంటే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో పాత్రికేయులకు అండగా నిలిచి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్ (చందు), పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, నరేందర్, నవీన్, పట్టణ నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్ , భరత్, విజయ్, బంటి, తో పాటు నిర్మల్ జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): నిర్మల్ పట్టణంలోని రాంరావ్ బాగ్ కాలనీలో రూ. 25 లక్షల నిధులతో హనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు పద్మాకర్, నవీన్, నరేందర్, భూపతి రెడ్డి, పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్, అల్లం భాస్కర్, గిల్లి విజయ్, తోట సురేందర్, చిరంజీవి, మురళి, భరత్, తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో రూ. 30 లక్షలతో శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయ ప్రహారీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు నవీన్, నరేందర్, భూపతి రెడ్డి, స్థానిక నాయకులు గంజి రాజు, స్వప్నిక్ , పట్టణ బీజేపీ నాయకులు అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, వోద్నాల రాజు, భరత్, జింక సూరి, నర్సయ్య, ఉత్తూరు పోశెట్టి, మురళి, కన్నా, సతీష్, నంద కిషోర్, నూకల సంతోష్, భీమ్ రావ్, బంటి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జీఓతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం జరగదు

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన అక్రెడిటేషన్ మార్గదర్శకాలు వృత్తిపరమైన జర్నలిస్టులను నష్టపర్చవని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. సంక్షేమ చర్యలు ఎలాంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించడంతో పాటు ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు యోచిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వపు అక్రెడిటేషన్ ఉత్తర్వులు ఉర్దూ జర్నలిస్టుల పట్ల అనుసరించిన వివక్షతను, చిన్న పత్రికల పట్ల చూపిన చిన్న చూపును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిన అంశాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. ఈ నేపథ్యంలోనే వాటిని కొత్త జీఓలో మార్పు చేసిన విషయాన్ని ఆయన వెల్లడించారు. నూతన జీఓపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అవాస్తవాలను వెల్లడిస్తూ, వక్రీకరిస్తూ సంక్షేమ చర్యలు విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేసారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ ఇవి వర్తిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ఈ విషయాలపై అవసరమైతే వివరణ కోరవచ్చని ఆయన సూచించారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యల పట్ల ముఖ్యమంత్రితో, సమాచార శాఖ మంత్రితో ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశాలు ఎలాగూ ఉంటాయన్నారు. ఇందుకు విరుద్ధంగా ఓ రాజకీయ ఎత్తుగడతో కొన్ని శక్తులు ఆందోళన చేయాలని తలపెట్టడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల పట్ల, వారి సమస్యల పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వాన ఉన్న ప్రజా ప్రభుత్వం సానుకూల పరిష్కారానికి వెళ్తుంది తప్పా, గత ప్రభుత్వం మాదిరిగా వివక్షత చూపే అవకాశమే లేదని ఆయన తెలిపారు. నూతన జిఓపై పనిగట్టుకొని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని విశ్వసించరాదని వర్కింగ్ జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగుల సంక్షేమంపై ప్రభు త్వం ప్రత్యేక చర్యలు

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో భారతదేశంలో శ్రామిక పీడిత వర్గాల విముక్తి కోసం సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజన్న జిల్లా జెండా ఎగరవేశారు . ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ నూరేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో అలుపెరగని సైద్ధాంతికపోరాటాలతో నిండి ఉంది. 1925 డిసెంబర్ 26 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్ లోని కార్పూర్ లో జరిగిన మహాసభలలో దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం బొంబాయిలో ఉండాలని నిర్ణయించి సింగార వేలు ను అధ్యక్షుడుగా ఆజాద్ సాహితి ఉపాధ్యక్షుడిగా ఎస్.విఘూటి జానకీ ప్రసాద్ హెూటల్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బొంబాయి కలకత్తా కాన్పూర్ మద్రాస్ లాహెూర్ లను ప్రొవిసియల్ కేంద్రాలుగా చేశారు. అయితే అంతకంటే ముందే 1920 అక్టోబర్ 17న తస్కెంట్లో ఎం ఎన్ రాయి బృందం లెనిన్ తో చర్చించి అనంతరం పార్టీ ఏర్పాటు ప్రకటించినప్పటికీ అది కొన్ని రహస్య కార్యకలాపాలకే పరిమితమైంది. ఆగ్లేయ ప్రభుత్వం 1924 లోనే కమ్యూనిస్టు బావ జాలంపై కాన్పూర్ కుట్ర కేసు బరాయించిన నేపథ్యంలో బహిరంగంగా ప్రజల్లో పని చేయాలని పార్టీ నిర్ణయించుకుంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయడం ఉత్పత్తి సాధనాలు సమాజానికి చెందేలా కార్మిక కర్షక రిపబ్లిక్ ను స్థాపించడం పార్టీ ప్రధాన ఆశయంగా ప్రకటించుకుంది. స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు. పెషావర్ మీరట్ కుట్ర కేసుల వంటి కఠిన నిర్బంధాలను బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని నడిపారు. ముఖ్యంగా నిజాం నిరంకుశత్వం కు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం తేబాగా బెంగాల్, వర్లి మహారాష్ట్ర, పునర్నిర్మాణ వాయిలార్ కేరళ



పోరాటాలుభారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి. 1942 క్విట్ ఇండియా ఉద్యమం వంటి కొన్ని కీలక సందర్భాలలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల వాంఛలకు భిన్నంగా ఉండటంతో పార్టీ కొంత నష్టాన్ని చవిచూసింది. 1950 తర్వాత ప్రవేశించిన మితవాద,అతివాద ధోరణుల ఫలితంగా, 1964లో పార్టీ చీలిపోయింది ఆ తర్వాత 1967 నక్సల్బరీ పోరాటం ధర్మిల 1969 లో చారు మజుధార్ నాయకత్వంలో సిపిఐ ఎంఎల్ ఏర్పడింది. అయితే వర్గ శత్రు నిర్మూలన వంటి అతివాద,దుస్సాయిక పద్ధతుల వల్ల ,విప్లవ శిబిరం అనేక గ్రూపులుగా విడిపోయి సైద్ధాంతిక పిడివాదంలో చిక్కుపోయింది. నేటిభారతంలో పెట్టుబడిదారీ విధానం, గ్లోబల్ కార్పొరేట్ సామ్రాజ్యం కొత్త రూపాల్లో ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. మతోన్మాద ఫాసిజం,కుల వివక్ష, ఆర్థిక అణచివేతల, నుంచి ప్రజలను విముక్తి చేయడమే నేటి కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం అని రాజన్న అన్నారు ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం అనుభవం నక్సల్బరీ శ్రీకాకుళ గోదావరి లోయ దండకారణ్య తదితర ఉద్యమాలను అనుభవం మనకు త్యాగాల దారినే కాదు, ఎన్నెన్నో గుణపాటాలను, వైఫల్యాలను పార్శ్వాలను అందించింది, ఈ అనుభవంతో భారత దేశంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరైన సైదాంతిక రాజకీయ పునాదుల మీద నిర్మించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మి. జిల్లా నాయకులు జి గంగామణి. టి యు సి ఐ జిల్లా నాయకులు రాజేందర్. లక్ష్మణ్, రవి. మారుతి .లక్ష్మీ. విజయ. లలిత. తైసిన్. రుక్మిణి. తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ రోజుకు చేరిన జర్నలిస్టుల నిరాహార దీక్ష

**నిర్మల్,డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల నిరాహార దీక్ష నాల్గవ రోజుకు చేరుకుంది. పలు సంఘాలు దీక్షకు మద్దతు తెలుపటం జరిగింది కానీ ప్రభుత్వం, అధికారులు, పాలకుల నుండి ఎలాంటి హామీ లభించకపోవడం శోచనీయం. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల్ని తమ సమస్యలుగా భావించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా ఉన్న పాత్రికేయుల పరిస్థితి చివరికి రోడ్డున పడి అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మన బ్రతుకులు మారి మన జీవితంలో కొత్త వెలుగులు ప్రకాశిస్తాయి అనే భావనతో బ్రతుకుతున్న పాత్రికేయులకు చివరికి అవి లభిస్తాయో లేదో అని భావన ఏర్పడింది.ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు పాలకులు, తమ గోడు అర్థం చేసుకొని సరైన న్యాయం చేయాలి అనేది పాత్రికేయుల కోరిక. ఈరోజు దీక్షా శిబిరానికి విచ్చేసి మద్దతు తెలిపిన వారు ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అప్పల చక్రాదరి,టిఆర్టియు సంఘ నాయకులు, పి ఈ టి ఏ సంఘ నాయకులు, సంస్కృత భాష ప్రచార సమితి,బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,నిర్మల్ చరిత్ర సంస్థ, జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు,బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, నిర్మల్ చరిత్ర కళాకారులు తదితరులు దీక్షా శిబిరానికి వచ్చి వారి సంఘీభావాన్ని తెలిపటం జరిగింది.

# ఏఎన్ఎమ్ అందరిని రెగ్యులర్ చేయాలి

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏఎన్ఎమ్ జిల్లా కమిటీ సమావేశం ఎస్ టియు భవనంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ లెప్రసీ సర్వే చేయము.2021 నుండి 2024 సంవత్సర%శీ% లెప్రసీ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి వెంటనే విడుదల చేయాలి. 2024 డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఫలితాలను విడుదల చేయాలి, మరియు ఎన్ సి డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి.సమాన పనికి సమాన వేతనం కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి,ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి.ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ లకు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలి, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎమ్ పీఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి,ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి,అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి. ఈ సమస్య పరిష్కారం కాకుంటే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి,శోభ, లక్ష్మి, నుస్రత్ తదితరులు పాల్గొన్నారు



# బాబా సాహెబ్ నువ్వే దిక్కు

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో నాలుగవ రోజుకు చేరుకున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలో భాగంగా ఈరోజు వినూత్న రీతిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత నాలుగు రోజులుగా దీక్ష నడుస్తున్న అధికారుల నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఎలాంటి హామీ లభించని పక్షంలో ప్రెస్ క్లబ్ వారు ఈ యొక్క దీక్షను ఉదృతం చేయాలని భావించి చివరకు ఈరోజు వినూత్నంగా నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ ర్యాలీ ఆర్డీవో ఆఫీస్ ముందర ఉన్న దీక్ష శిబిరం నుండి ప్రారంభమై వివేకానందచౌక్, బస్టాండ్, ఎన్టీఆర్ ట్యాంక్బండ్ వరకు చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించి అక్కడి నుండి బుధవార్ పేట్,పాత బస్టాండ్,జయశంకర్ చౌరస్తా మీదుగా దీక్షా శిబిరం వద్దకు వచ్చి చేరుకున్నది. భారత రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ మీరు పాత్రికేయులకు న్యాయబద్ధంగా ఇచ్చే ఇళ్ల స్థలాలు ఇప్పించే



దీవెన ఇవ్వాలని కోరుతున్నాము. తాము ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న మా తలరాతలు మారటం లేదని తెలియజేయడం జరిగింది. ఎండనక

వాననక, రాత్రనక, పగలనక ప్రతిరోజు ప్రజల సమస్యలే తమ సమస్యలుగా భావించి ఆ ప్రజల కొరకే అనునిత్యం పాటుపడుతున్న మా పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయింది. ఆపన్న హస్తం అందించాల్సినటువంటి చేతులే ఆశ చూపి వదిలేస్తున్నాయి.కాబట్టి ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం కళ్లు తెరిచి మా సమస్యలను పరిష్కరించి మాకు తగు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము. ఈ ర్యాలీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.



# నాల్గవ రోజుకు చేరిన జర్నలిస్టుల నిరాహార దీక్ష

**నిర్మల్,డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల నిరాహార దీక్ష నాల్గవ రోజుకు చేరుకుంది. పలు సంఘాలు దీక్షకు మద్దతు తెలుపటం జరిగింది కానీ ప్రభుత్వం, అధికారులు, పాలకుల నుండి ఎలాంటి హామీ లభించకపోవడం శోచనీయం. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల్ని తమ సమస్యలుగా భావించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా ఉన్న పాత్రికేయుల పరిస్థితి చివరికి రోడ్డున పడి అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మన బ్రతుకులు మారి మన జీవితంలో కొత్త వెలుగులు ప్రకాశిస్తాయి అనే భావనతో బ్రతుకుతున్న పాత్రికేయులకు చివరికి అవి లభిస్తాయో లేదో అని భావన ఏర్పడింది.ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు పాలకులు, తమ గోడు అర్థం చేసుకొని సరైన న్యాయం చేయాలి అనేది పాత్రికేయుల కోరిక. ఈరోజు దీక్షా శిబిరానికి విచ్చేసి మద్దతు తెలిపిన వారు ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అప్పల చక్రాదరి,టీఆర్టియు సంఘ నాయకులు, పి ఈ టి ఏ సంఘ నాయకులు, సంస్కృత భాష ప్రచార సమితి,బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,నిర్మల్ చరిత్ర సంస్థ, జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు,బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్, నిర్మల్ చరిత్ర కళాకారులు తదితరులు దీక్షా శిబిరానికి వచ్చి వారి సంఘీభావాన్ని తెలిపటం జరిగింది.

# ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబ డి ఉంది

**కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 26. (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబ డి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఎయిర్‌పోర్ట్ (విమానాశ్రయం) నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శు క్రవారం సాయంత్రం ఆయన స్థానిక ఎయిర్‌పోర్ట్ మైదానాన్ని సంద ర్శించి, విమానాశ్రయం ఏర్పా టుకు సంబంధించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తది తరులు ఈ కార్యక్రమంలో పా ల్గొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మా ణానికి అవసరమైన భూసేకర ణ ప్రక్రియ, నిర్మాణ స్థలం యొ క్క మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భం గా అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూ మి యొక్క సరిహద్దులు, అం దుబాటులో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్ ను మంత్రికి చూపించి, వివరాలను నివేదించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ విమానాశ్రయం నిర్మాణం ఆది లాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యత ఇస్తుందని తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాల న్నింటినీ దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధా నించాలనే ప్రధాని నరేంద్ర మో దీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయ డానికి కృషి చేస్తామని తెలిపా రు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియ ను



వేగవంతం చేయాలని అధి కారులను ఆదేశించామని అ న్నారు. నిర్మాణ పనులు సాధ్య మైనంత త్వరగా ప్రారంభమ య్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికా రులకు సూచించారు. రాష్ట్ర ప్ర భుత్వం నుండి కూడా ఈ ప్రాజె క్టుకు పూర్తి సహకారం ఉంటుం దని ఆశిస్తున్నాం అని అన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపా ర అవసరాలు తీరు తాయన్నా రు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారు లకు దిశానిర్దేశం చేశారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, ప ర్యాటక రంగానికి ఊతమిస్తుం దని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, విమానాశ్రయాల అథారిటీ ఆ ఫ్ ఇండియా (%ూూ×%)కి చెందిన ఇంజినీర్లు, ఆర్డీఓ స్రవంతి, ము న్సిపల్ కమిషనర్ రాజు, అధి కారులు పాల్గొ న్నారు.

# ఆత్మీయ సన్మాన సభ కు తరలి రావాలి కునేరు భూమన్న



**సారంగాపూర్, డిసెంబర్ 26.ప్రజా జ్యోతి:** నిర్మల్ నియోజకవర్గం లో శనివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభకు కార్యకర్తలు పాల్గొన్నాలని సారంగాపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్స్చేంజ్ టూరిజం శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు,పి సుదర్శన్ రెడ్డి భోదన్ శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహా దరులు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం రెడ్డి ఫంక్షన్ హాల్ ఉంటుందని తెలిపారు.

# మూగజీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

**సారంగాపూర్, డిసెంబర్ 26.ప్రజా జ్యోతి:** మండలం కేంద్రం లో శుక్రవారం పశు వైద్య అధికారి సునీల్ మూగజీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవాలు ఉన్న రైతులు తప్పనిసరిగా మందును పశువులకు వేయాలని అన్నారు.దీని ద్వారా నట్టలు నివారించుకోవచ్చని తెలిపారు. సారంగాపూర్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిరా కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు విట్టల్ భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టిపిపి ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్ గా డి. దేవేందర్ సింగ్

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి ఎస్టిపిపి కి నూతన ఎస్టి లైజన్ ఆఫీసర్ గా డి. దేవేందర్ సింగ్, ఈఈ, ని నియమిస్తూ కార్పోరేట్ జీఎం(పర్సనల్)(ఐఆర్ అండ్ పిఎం) ఉత్తర్వులు జారి చేశారు. . శుక్రవారం జరిగిన జరిగిన ఒక సమావేశంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని డి. దేవేందర్ సింగ్, ఈఈ కి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు, ఎస్టిపిపి ఉద్యోగులు డి. దేవేందర్ సింగ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి సభ్యుడు డి. దేవేందర్ సింగ్ మాట్లాడుతూ, తనను ఎంపిక చేసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా కు , సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఎస్టిపిపి ఎస్టి లైజన్ ఆఫీసర్ డి. దేవేందర్ సింగ్ , ఎస్టిపిపి ఎస్టి బ్రాంచ్ అధ్యక్షులు బి. తిరుమల్ , ఎస్బో టు ఈడి కే వెంకటయ్య , బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కేవి శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చే 5వ తరగతి గురుకుల పాఠశాల ఎంట్రన్స్ టెస్ట్ గోడప్రతుల విడుదల



**ఖానాపూర్ డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ) :** గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి ఎంట్రన్స్ టెస్ట్ గోడప్ర తులను లచ్చ నెల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శకుంతల ఖానాపూర్ శాసనసభ్యులు చేతుల మీదుగా ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు అసత్తు గల విద్యార్థులు ప్రవేశ పరీక్షలో రాణించి గురుకులాల్లో సీట్లు పొందాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆకాంక్షించారు

## రాజురా లో పశువులకు నట్టల నివారణ వ్యాక్సిన్



**ఖానాపూర్ రూలర్ డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):**గొర్రెలు, మేకల కాపర్లు నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఖానాపురం మండలం రాజుర సర్పంచ్ చేగంటి మల్లేష్ అన్నారు. ఖానాపూర్ మండల పశువైద్య శాఖ ఇన్చార్జి అధికారి సౌందర్య ఆధ్వర్యంలో మండలంలోని రాజుర గ్రామంలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సిబ్బంది నాయకులు శెట్టి సంజీవ్, తదితరులు ఉన్నారు

## చికిత్స పొందుతున్న వ్యక్తులను పరామర్శించిన బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్

ఖానాపూర్ డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ అసెంబ్లీ బి ఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులను పరామర్శించారు ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కృష్ణంరాజు మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తల్లి అనారోగ్యంతో నిర్మల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారంజాన్సన్ నాయక్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు అలాగే మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరు రాజలింగం సతీమణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇరువురు వ్యక్తులకు మెరుగైన చికిత్సలు అందించాలని ఆసుపత్రి వైద్యాధికారులను జాన్సన్ నాయక్ కోరారు



# నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**తలమడుగు, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** నూతనంగా గెలుపొందిన స ర్పంచులు, ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పట్టుదల తో కృషి చేయాలని రాజకీయా లకతీతంగా అభివృద్ధే ధ్యేయం గా ముందుకు సాగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలు పు నిచ్చారు. తలమడుగు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలు పొందిన సందర్భంగా మండ లంలోని బరంపూర్ గ్రామంలో నిర్వహించిన సన్మాన సభ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.ఒక పండుగలా మొదలైన నూతన సర్పంచుల సన్మాన సభ పట్ల బరంపూర్ గ్రామం మెరిసి పోయింది. అట్ట హాసంగా మొదలైన సన్మాన కా ర్యక్రమంలో ముందుగా 69 సం వత్సరాల తర్వాత జరిగిన బ రంపూర్ సర్పంచ్ ఎన్నికల్లో గె లుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి మెస్రందేవు రావుని, ఉపసర్పం చ్ రంజిత్ రెడ్డిని గ్రామపంచా యతీలో సన్మానించి సర్పంచ్ సీటులో కూర్చోబెట్టి అభినం దించారు. అనంతరం మండ లంలోని తలమడుగు – ఎలు గుచంటి, సుంకిడి – నర్సమ్మ ప్రకాష్, ఖోడాద్ – ఎముల ప్రి యాంక లక్ష్మారెడ్డి, కుచులపూ ర్ – మోడెపు వెంకన్న, చర్లపల్లి – ఆత్రం అంజనీబాయి అశోక్, లక్ష్మీపూర్ – తొడసం రాధమ నోహర్, అర్లి – నారులక్ష్మీ,ఉమ్రి – మెస్రం సావిత్రబాయి మనో హర్, పల్సి(బి) – నైతంలక్ష్మణ్, పల్సి(బి) తాండ – జాదవ్ ఆర్తి ప్రభు, నందిగామ – మెస్రం భీం రావ్, దోర్లి – గోడం పూజారివి, దేవాపూర్ – పోరండ్ల సంతోష్ లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ సన్మానించి అభినందిం చారు. ఈ




సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ మండలంలోని గ్రామాల ను అభివృద్ధి చేసే బాధ్యత తీ సుకుంటానని, ఎలాంటి సమ స్యలు ఉన్నా తెలియ జేయాల న్నారు. 69 సంవత్సరాల త ర్వాత బరంపూర్ గ్రామంలో బీ ఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు అం టే గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ ని కోరుకుంటున్నారని అర్థమని అన్నారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసింది కేసీఆర్ బీ ఆర్ ఎస్ ప్రభుత్వమని ప్రజల కు తెలుసన్నారు. రాష్ట్రం రాక ముందు మండలంలో తాగు నీ టి కష్టాలు ఉండేవని, రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యా క భగీరథుడుగా మిషన్ భగీర థ పేరు పెట్టి నీరు అందించా ర న్నారు. కేసీఆర్ ఏంచేశారు అ ని అడిగే వారు భాగ్య నగరం వెళ్లినా, బరంపూర్ వెళ్లినా కని పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మా జీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు...

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటాలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. సిపిఐ పార్టీ 101 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సీపీఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జెండా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు .ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు . ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ, 26, డిసెంబర్, 1925 న సిపిఐ పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలని, పోరాటాలను నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల, విద్యార్థులకు అనేక చట్టాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకి ఉన్నదన్నారు. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించినదన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 న ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని , కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖలీందర్ అలీఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు,మిర్యాల రాజేశ్వర్ రావు, పూజారి రామన్న,వనం సత్యనారాయణ, చాడా మహేందర్ రెడ్డి,సిపిఐ నాయకులు ,బియ్యాల రాజేశం,మారపల్లి రవి,మెరుగు రాజేశం ,గుమాస మల్లేష్,వామిడాల సత్యనారాయణ, సిరికొండ రాయమల్లు, ఖతదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ లో త్వరలోనే ఏ యిర్ పోర్ట్ నిర్మాణం పనులు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లో త్వరలోనే ఎ యిర్ పోర్టు నిర్మాణ పనులను చేపడతామని కేంద్ర మంత్రి కిష న్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవా రం ఆదిలాబాద్ లోని ఎయిర్ పోర్టు స్థలాన్ని ఆయన ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ లతో కలిసి పరిశీ లిం చారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రి య, నిర్మాణ స్థలం మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భంగా అధికా రుల నుండి అడిగి తెలుసుకు న్నారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కు సంబంధించిన భూమి యొ క్క సరిహద్దులు, అందుబాటు లో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్‌ను మంత్రికి చూపిం చి, వివరాలను నివేదించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఈ విమానాశ్ర యం నిర్మాణం ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య త ఇస్తుందని తెలిపారు. తెలం గాణలోని మారుమూల ప్రాం తాలన్నింటినీ దేశంలోని ప్రధా న నగరాలతో అను సంధానిం చాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయ డానికి కృషి చేస్తామని తెలిపా రు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని అధి కారులను ఆదేశించామని అ న్నారు. నిర్మాణ పనులు సాధ్య మైనంత త్వరగా ప్రారంభమ య్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికా రులకు సూచించారు. రాష్ట్ర ప్ర భుత్వం నుండి కూడా ఈ ప్రాజె క్టుకు పూర్తి సహకారం ఉంటుం దని ఆశిస్తున్నాం అన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వ యంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్ర జల రవాణా, వ్యాపార అవస రాలు తీరుతాయన్నారు. ఆది లాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుం జుకునేలా చర్యలు తీసుకోవా లని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన అవినీతి పార్టీలను పాత రేయాలి



అది ఆదిలాబాద్ నుంచి మొదలు కావాలి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):** రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలన సాగిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. అం దు చేతనే ఈ అవినీతి పార్టీల ను పాతరేసేందుకు ఆదిలాబా ద్ నుండే మార్పు మొదలు పె ట్టాలని పిలుపునిచ్చారు. శుక్ర వారం ఆదిలాబాద్ జిల్లా పర్య టనలో భాగంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన బీజేపీ స ర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్య క్రమంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీ గోడం నగేష్, ఎ మ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ ల తో కలిసి సర్పంచులను శాలు వాతో సత్కరించి అభి నందిం చారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలం గాణలో డబుల్ ఇంజన్ సర్కా ర్ వస్తేనే రాష్ట్ర పరిస్థితి బాగు పడుతోందన్నారు. అందుకోసం అసెంబ్లీలో బీజేపీ జెండా ఎగర వేయాలని పిలుపునిచ్చారు. నీతికి, నిజాయితీకి, అభివృద్ధి కి ప్రతిరూపం ఆనాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి అని ఆయన అడుగుజాడల్లో ప్రస్తు త ప్రధాని నరేంద్ర మోడీ కొన సాగుతున్నారని అన్నారు. గ్రా మాల్లో అభివృద్ధి కార్యక్రమాల కు కేంద్రం నుండే నిధులు వస్తు న్నాయని, వాటిని రాష్ట్ర ప్రభు త్వం పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆ రోపించా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, ఎమ్మెల్సీ మల్కా కొ మురయ్య, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బాసర వార్డు సభ్యునిగా గెలుపొందిన పుట్టి లక్ష్మీ గంగాధర్ కు ఘన సన్మానము

**బాసర డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** బాసర: మండల కేంద్రంలోని బాసరలోఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాసర 8వ వార్డు సభ్యునిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన పుట్టి లక్ష్మీ గంగాధర్ ని రెడ్డిక సంఘం యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, వార్డు అభివృద్ధిలో లక్ష్మీ గంగాధర్ చురుకైన పాత్ర పోషించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. తమపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు మరియు సహకరించిన మిత్రులకు లక్ష్మీ గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక యూత్ సభ్యులు గడ్డం రాజేందర్ సుద్దుల గంగా ప్రసాద్?సాయికుమార్, కిషోర్? జలంధర్ రవి, పుట్టి నరేష్ గణేష్, గడ్డం సాయి ?లక్ష్మి ప్రసాద్, సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలి

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు .మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలోని ముల్కల్ల లో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట ప్రకటించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1952 నుంఛి అసెంబ్లీకి 94 మంది మహిళలు ఎన్నిక అయితే అందులో 54 మంది మహిళలు అగ్రకులాల మహిళలే అని, రాష్ట్ర జనాభాలో అగ్రకులాల మహిళల శాతం కేవలం రెండు శాతం మాత్రమే అని అన్నారు . రాష్ట్ర జనాభాలో బీసీ మహిళల శాతం 30 శాతం ఉన్నా బీసీ మహిళలు ఎన్నికయింది కేవలం ఎనిమిది మంది బిసి మహిళలు మాత్రమే అని, ఇది వివక్ష కాదా అని అడుగుతున్నామన్నారు . ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ మహిళలకు పంచాయతీ నుంఛి పార్లమెంటు వరకు బిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం 30 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో ఈ అంశాన్ని మహిళా సమాజం ముందు ఎండగడతామని, బీసీ మహిళల ముందు బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని హెచ్చరిస్తున్నామన్నారు . .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య ,శాఖ పూరి భీమ్సేన్ ,చంద్రగిరి చంద్రమౌళి, రాజన్న చారి, ఎస్ శ్రీనివాస్, ఆర్ వెంకట్ ,ఆర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వర్ లో 28 నుంఛి బీమా ఉద్యోగుల జాతీయ మహాసభలు

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంఛి ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో అఖిలభారత బీమా ఉద్యోగుల మహాసభలు జరగనున్నాయని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. మంచిర్యాల ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో శుక్రవారం మహాసభల గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీమా రంగంలో నెలకొన్న స్థితిగతులతో పాటు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలలో చర్చిస్తారని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొస్తున్న విదేశీ పెట్టుబడుల పెంపును ఎదుర్కోవడానికి దేశవ్యాప్త కార్యాచరణను సభలలో రూపొందిస్తారని వారు తెలిపారు. గత 75 యేళ్లుగా ప్రభుత్వ రంగ బీమా సంస్థల పరిరక్షణ కోసం, ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం తమ సంఘం ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అలుపెరుగని పోరాటాలను చేపట్టిందన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ ప్రారంభించే ఈ మహాసభలల వివిధ జాతీయ స్థాయి కార్మిక సంఘాల నాయకులతో పాటు బీమా సంఘం జాతీయ నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న బీమా ఉద్యమ కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలు జనవరి 1 వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ కరీంనగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి ఆర్. రాజేశం, మంచిర్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎ. తిరుపతి రెడ్డి, ఎం. రామదాసు, రమేష్ బాబు, హిమశ్రీ, చరణ్ కుమార్, గోపికృష్ణ, సమత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని అంబేద్కర్ చౌక్ పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహిళా భవనంలోకి మార్చాలి

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి పత్రం**

**మంచిర్యాల/చెన్నూర్ , 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో నీ హైవే రోడ్డుకు దగ్గరగా ఉన్న తాసిల్దార్ కార్యాలయాన్ని అంబేద్కర్ చౌక్ పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహిళా భవనంలోకి మార్చేల చర్యలు తీసుకోవాలని చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి చెన్నూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాత బస్టాండ్ ఏరియాలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంను కులగొట్టి హైవే రోడ్డుకు, అది కూడా ఐకెపి సెంటర్ ఇరుకైన గదిలో తాసిల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , దానిల్ల చెన్నూరు పట్టణ ప్రాంత ప్రజలకు, మండల ప్రజలకు అక్కడికి వెళ్లడానికి నానా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు . అలాగే ఇక్కడి పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంను అక్కడికి తరలించడం ద్వారా ఇక్కడ కొంతమంది యువకులు ఉపాధిని కూడా కోల్పోవడం జరిగిందని, దానిని దృష్టిలో ఉంచుకొని కార్మిక శాఖ మంత్రి గా గడ్డ వివేక్ వెంకటస్వామి మళ్లీ పాత



అంబేద్కర్ చౌక్ పాత బస్టాండ్ ప్రాంతంకు పునర్వైభవం తేవడానికి తాసిల్దార్ కార్యాలయంను ఇక్కడ నే ఏర్పాటు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు . ఇచ్చిన వినతి పత్రానికి మంత్రి స్పందించి వెంటనే ఫ్యాక్స్ ద్వారా కలెక్టర్ కు కూడా పంపించి ఫోన్ చేయడం జరిగింది. మంత్రి వెంటనే పని పూర్తి చేయడంతో కార్యకర్తలు కేరింతలతో మంత్రికి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చెన్నూర్ టౌన్ ప్రెసిడెంట్ చేన్న సూర్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈర్ల నారాయణ, సుశీల్ కుమార్, చింతల శ్రీను, తనుగుల రవి, పెండ్యాల శ్రీకాంత్, లింగంపల్లి మహేష్, రమేష్, కడవండి మహేష్, ప్రశాంత్, కమలాకర్, కొంపల్లి బాణేష్, నరేష్, ఓద్ది సచిన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపి ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్‌గా దేవేందర్ సింగ్ నియామకం

**జైపూర్, డిసెంబర్ 26: (ప్రజా జ్యోతి):** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఏరియా ఎస్టి లైజన్ ఆఫీసర్‌గా డి. దేవేందర్ సింగ్, ఈఈ ని నియమిస్తూ కార్పొరేట్ జీఎం (పర్సనల్) (ఐఆర్ పీఎం) ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. జైపూర్ మండలంలోని పవర్ ప్లాంట్ లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి చేతుల మీదుగా నియామక పత్రాన్ని డి. దేవేందర్ సింగ్ కి అందించారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఎస్టిపిపి ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దేవేందర్ సింగ్ మాట్లాడుతూ తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా కి, సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతులా,ఎస్టిపిపి ఎస్టి బ్రాంచ్ అధ్యక్షులు బి. తిరుమల్ , ఎస్వో టు ఈడి కే. వెంకటయ్య, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ శుభ్రత- జేసీబీతో మురికి తొలగింపు

**జైపూర్: డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** జైపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి మురికి నీరు నిల్వ ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను గుర్తించిన నాయకులు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో డ్రైనేజీని పూర్తిగా శుభ్రం చేయించారు. 7వ వార్డు పరిధిలోని ఇందిరమ్మ కాలనీ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న డ్రైనేజీ లైన్‌ను పరిశుభ్రం చేసి పరిశుభ్రత పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు అంబల్ల సంపత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు మనుబోతుల సమ్మయ్య, బీస్వాలా రవి, పళ్ళ రాజు, అంబల్ల రవి, అరిగేలా శ్రీనివాస్, మంతెన లక్ష్మణ్, ఇరిగిరాల లింగయ్యలు సహకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో పరిశుభ్రతకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు చేపట్టిన శుభ్రత కార్యక్రమానికి సంతృప్తి వ్యక్తం చేశారు.





# భువనేశ్వర్ లో 28 నుంచి బీమా ఉద్యోగుల జాతీయ మహాసభలు

**2 గోడ ప్రతులను ఆవిష్కరించిన మంచిర్యాల బీమా ఉద్యోగులు**

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో అఖిలభారత బీమా ఉద్యోగుల మహాసభలు జరగనున్నాయని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. మంచిర్యాల ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో శుక్రవారం మహాసభల గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీమా రంగంలో నెలకొన్న స్థితిగతులతో పాటు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలలో చర్చిస్తారని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొస్తున్న విదేశీ పెట్టుబడుల పెంపును ఎదుర్కోవడానికి దేశవ్యాప్త కార్యాచరణను సభలలో రూపొందిస్తారని వారు తెలిపారు. గత 75 యేళ్లుగా ప్రభుత్వ రంగ బీమా సంస్థల పరిరక్షణ కోసం, ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం తమ సంఘం ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అలుపెరుగని పోరాటాలను చేపట్టిందన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ ప్రారంభించే ఈ మహాసభలల వివిధ జాతీయ స్థాయి కార్మిక సంఘాల నాయకులతో పాటు బీమా సంఘం జాతీయ నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న బీమా ఉద్యమ కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలు జనవరి 1 వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ కరీంనగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి ఆర్. రాజేశం, మంచిర్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎ. తిరుపతి రెడ్డి, ఎం. రామదాసు, రమేష్ బాబు, హిమశ్రీ, చరణ్ కుమార్, గోపికృష్ణ, సమత్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీని ఆపాలి

**సి ఐ టి యు శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ నాయకులు**

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** పాత అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీని ఆపాలని సి ఐ టి యు శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు .మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ లో శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ సభ్యులు కస్తూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అరిగే సందీప్ అధ్యక్షతన గతంలో ఎప్పుడో సర్ఫేస్ లో పని చేసిన వారికి అండర్ గ్రౌండ్ అలవెన్స్ రికవరీ చేస్తామని ఇచ్చిన లెటర్లను నిలుపుదల చేయాలని కోరుతూ కార్మికులతో సంతకాల సేకరణ చేసి షిఫ్ట్ ఇంచార్జ్ , డిప్యూటీ మేనేజర్ సాత్విక్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కస్తూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, కంపెనీ అవసరాల నిమిత్తము సర్ఫేస్ లో పనిచేయించుకుని అప్పుడు పట్టించుకోక ఇన్ని నెలల తర్వాత ఇప్పుడు అండర్ గ్రౌండ్ అలవెన్స్ కట్టించారని దాన్ని రికవరీ చేస్తున్నామని ఇప్పుడు లెటర్లు ఇవ్వడం సరైనది కాదని, వారి రికవరీలను నిలుపుదల చేయాలన్నారు . గుర్తింపు సంఘం ఈ అంశం పై గతంలో మాట్లాడామని చెప్పిన ఇప్పటికీ పాత రికవరీ అంటూ రికవరి చేస్తామని లెటర్లు ఇస్తున్నారని ఇది గుర్తింపు సంఘం వైఫల్యం అని అన్నారు. దీనిని వెంటనే విరమించుకోవాలన్నారు.



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**ఖమన్ గ్రామ ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్ స్పష్టం**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** ఖమన్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన లోబడే లాహుకుమార్ గ్రామాభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకుని పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉపసర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం లాహుకుమార్ మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేయడం తన లక్ష్యమని తెలిపారు. అలాగే సర్పంచ్‌తో సమన్వయంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని లాహుకుమార్ వెల్లడించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేకంగా ఆలోచిస్తామని, విద్య, ఆరోగ్యం, పారిశుధ్య రంగాల్లో గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయకుండా నిజాయితీగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని, ఖమన్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్ స్పష్టం చేశారు.

## చింతలమానేపల్లిమండలం లంబాడిహెట్టి సర్పంచ్,వార్డు మెంబర్లు,బీజేపీపార్టీలో చేరిక....

**చింతలమానేపల్లి:డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో చింతలమానేపల్లి మండలం లంబాడిహెట్టి గ్రామానికి చెందిన సర్పంచ్ లావుడే బాలునాయక్, వార్డు మెంబర్లతో కలిసి భాజపాలో ఆహ్వానించి,చేరినారు, వారికి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకిసిర్పూర్ శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** బంబారా గ్రామపంచాయతీ పరిధిలో పశువైద్య మరియు పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య ప్రారంభించి మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం మెరుగుపడేందుకు నట్టల నివారణ మందుల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. రైతులు నిర్ణీత కాల వ్యవధిలో తప్పనిసరిగా ఈ మందులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణజీ, ఉప్ప సర్పంచ్ సంతోష్ పాల్గొని, పశుపోషణ రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అలాగే మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలాజీలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహేష్, రాంచందర్, పోషం, సాంబయ్య, గోపాల్, నగేష్, బాలాజీ, శ్రీశైలు తదితరులు పాల్గొని మందులు స్వీకరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై గ్రామస్తులు పశువైద్య శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత,ప్రజలకు అవగాహన నిర్వహణ

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, కేరమేరి మండలంలోని కెలికే గ్రామంలో పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, బాల్య వివాహాల అపాయం, సైబర్ క్రైమ్స్ నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలు మరియు ఇతర సామాజిక సమస్యలపై గ్రామస్తులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన సరఫరా చేసిన వెంటనే డయాల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ కళా జాత బృందం పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ప్రదర్శనలు నిర్వహించింది. కళాబృంద సభ్యులు,గ్రామస్తులు, యువత, విద్యార్థులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## యువకులు పెడమార్గంలో పయనించకుండా ఉండడానికి క్రికెట్ టోర్నమెంట్లు అవసరము

**మంచిర్యాల/బెల్లంపల్లి , 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** యువకులు పెడమార్గంలో పయనించకుండా ఉండడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు అవసరమని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు . బెల్లంపల్లి మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎంసి క్రికెట్ మైదానంలో శుక్రవారం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంటును బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువకులు పెడమార్గంలో పయనించకుండా ఉండడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు అవసరమన్నారు. క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని సాధించి పేరు సంపాదించాలన్నారు. ఈ లీగ్ టోర్నమెంట్ ను మూడు విభాగాలుగా ఏబిసి పేరుతో విభజించి పోటీలు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ క్రికెటర్ ఈగ వెంకటస్వామి అకాడమీ ఇన్చార్జ్ అల్లం వెంకటేశ్వర్లు కోచ్ జాడి శేఖర్, సీనియర్ క్రికెటర్లు బూడే సత్తి, గీస రాములు, జి శ్రీనివాస్ చారి, అల్లం గౌతం పిఎటి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:** ఖాప్రి గ్రామంలో ఇందిరమ్మ గృహాల పరిస్థితిని వావుదం గ్రామ సర్పంచ్ కోరెంగ జుగాదిరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరియు ఇప్పటికే పూర్తైన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, మౌలిక సదుపాయాల లేమి వంటి అంశాలపై లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ కోరెంగ జుగాదిరావు సూచించారు. అలాగే నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణం జరగాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి పథకాన్ని పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**మంచిర్యాల, 26,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల కార్యక్రమం శుక్రవారం పారమిత హెరిటేజ్ స్కూల్ పద్మనగర్ కరీంనగర్ లో ప్రారంభం అయింది . దిశంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల కార్యక్రమం జరుగుతున్నది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సదాశయ ఫౌండేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్రం నుండి వచ్చిన వివిధ జిల్లాల విద్యార్థులు,టీచర్లకు మూఢ నమ్మకాలు,అశాస్త్రీయమైన ఆలోచనలు, సైన్స్ పట్ల ఉన్న అపోహలు, తెలియని విషయాలకు ,పాల్గొన్న ప్రొఫెసర్స్ లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ రామచంద్రయ్య, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రసాదరావు లు పాల్గొని వివరణ ఇచ్చారు.

## బట్టుపల్లి గ్రామపంచాయతీ 9వ వార్డ్ అభివృద్దే ముఖ్య ధ్యేయంగా విద్యావంతుడైన అరిగేలా శ్రీకాంత్ వార్డ్ మెంబర్ గా నామినేషన్ దాఖలు



**సిర్పూర్(టి) నియోజకవర్గం డిసెంబర్ 3, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్నగర్ మండలం3వ విడత స్థానికసంస్థల ఎన్నికలో భాగంగా మండల కేంద్రంలోని బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డ్ సభ్యుడిగానామినేషన్ పత్రం దాఖలు చేసిన విద్యావంతుడు అరిగేలా శ్రీకాంత్,అనంతరం వారు మాట్లాడుతూ.. 9వ వార్డ్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని అన్నారు వార్డు అభివృద్దే ముఖ్యధ్యేయ మని అన్నారు.వార్డులో విధి దీపాల ఏర్పాటు, వైద్య, విద్య బలోపేతం, రైతుల మహిళల యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలుచేస్తామని అన్నారు.తాగు నీరు సమస్య లేకుండా చూస్తానని అన్నారు.వార్డ్ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సలహాలు సూచన లు తీసుకొని ముందుకు సాగుతా మని అన్నారు.వార్డ్ మెంబర్ గా గెలిపించి వార్డ్ అభివృద్ధిలో మరో మెట్టు పైకి తీసుకెళ్లే అవకాశం ఇవ్వాలని కోరారు.వార్డ్ మెంబర్ గా గెలిపిస్తే నిరంతరం వార్డు ప్రజ లకు అండగా ఉండి అభివృద్ధి తోపాటు అన్ని రకాల సేవ కార్యక్రమాలు చేస్తూ ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

## ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేయాలి.



**డిసెంబర్ 26 సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి జాజ్యోతి ప్రతినిది:** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ... కార్మికులను కట్టు బానిసలుగా చేసే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. పనిదినాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడమంటే ఫ్యాక్టరీల యజమానులకు అనుకూలంగా చట్టాన్ని మార్చడమే. కనీస వేతనాలు అమలు కావని ఎలాంటి నోటీసులు లేకుండా కార్మికులను తొలగించే హక్కును కంపెనీ యజమానులకు కల్పించారని. రైతు ఉద్యమం నిర్వహించనట్లే కార్మికులు సంఘటితమై ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహించి. రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలని కోరుతూ కొత్త చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రుద్దు చేస్తూ వీబి-జీ-రాం-జీ పథకం పేరుతో కేంద్రం నుంచి ఇవ్వాల్సిన 90 శాతం నిధులను రద్దు చేస్తు 60 శాతానికి కుదిస్తూ రాష్ట్రాలు 40% నిధులు ఇవ్వాలని చట్టాన్ని మార్చారు. గతంలో కేంద్రమే 90% నిధులు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి ఇచ్చేవాళ్ళు ఈరోజు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పేరు మారుస్తూ కూలీల పొట్ట కొడుతూ మళ్లీ గ్రామాలలో భూస్వాముల మీద ఆధారపడే బ్రతుకులు తేవడానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూకేంద్ర బిజెపి సర్కార్ చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పేద కూలీల పక్షాన నిరసనలు వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె రాజేందర్, సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి. సిఐటియు జిల్లా నాయకులు ముంజం శ్రీనివాస్ కూశన రాజన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టికానంద్ గొడిసెల కార్తీక్ జిల్లా కమిటీ సభ్యురాలు మంజుల నాయకులు రాజ్ కుమార్ దుర్గం నిఖిల్ ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత జిల్లా సహాయక కార్యదర్శి నంది పద్మ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర నిషేధిత మాంజా సీజ్

**ఆసిఫాబాద్ డిసెంబర్26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదకరమైన చైనా మాంజా విక్రయాలపై విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు దాడి నిర్వహించారు. ఆసిఫాబాద్ ఏరియాలోని దుకాణంలో ప్రభుత్వం నిషేధించబడిన చైనా మాంజాను అక్రమంగా విక్రయిస్తుండగా సిసిఎస్ పోలీసులు దాడి చేయగా, నిషేధిత చైనా మాంజా 10 రీల్స్, మొత్తం 4000/- రూపాయల విలువగల అక్రమ చైనా మాంజాను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు.చైనా మాంజా వలన పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా, మనుషులకు, ముఖ్యంగా పిల్లలకు ప్రాణాపాయం కలిగే అవకాశముందని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ..ఎవరూ కూడా చైనా మాంజాను విక్రయించకూడదు. భవిష్యత్తులో ఇలాంటి మాంజాను తీసుకువచ్చి అనవసరంగా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొవద్దు అని దుకాణదారులను హెచ్చరించారు.

## ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి - జిఎం రాధాకృష్ణ...

**మందమర్రి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా సింగరేణి అధ్వర్యంలో జనవరిలో జరగనున్న సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు పై జిఎం రాధాకృష్ణ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిఎం రాధాకృష్ణ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్కే 1 గని పాలవాగు వద్ద జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సమ్మక్క సారక్క జాతరను వైభవంగా నిర్వహించాలని గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు కృషి చేయాలని జీ.ఎం రాధాక్రిష్ణ పేర్కొన్నారు. జాతర వద్ద చేయాల్సిన పనులు, మరమత్తులు, తాత్కాలిక మరుగుదొడ్లు, మంచి నీటి వసతులతో పాటు, విద్యుత్ దీపాలు, అలంకరణ పై దృష్టి పెట్టాలన్నారు. భక్తులు వెళ్లేందుకు వీలుగా తాత్కాలిక రోడ్లను కూడ ఏర్పాటు చేయాలని, మేడారం జాతరను తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని జిఎం రాధాకృష్ణ తెలిపారు.



## గ్రామస్తుల సౌకర్యమే లక్ష్యం: సర్పంచ్ వందన రోడ్డు పునరుద్ధరణ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి ప్ర:** ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ వందన శుక్రవారం రోడ్డు మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ పరిధిలోని పులాజీ బాబా ఆలయానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గుర్తించిన సర్పంచ్, బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో రోడ్డును మరమ్మతులు చేసి మళ్లీ ఉపయోగయోగ్యంగా తీర్చిదిద్దించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వందన మాట్లాడుతూ, “ప్రజల సౌకర్యమే మా ప్రధాన లక్ష్యం” అని తెలిపారు. అలాగే, గ్రామంలో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ చొరవకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామస్తులు, భక్తులు రహదారి మెరుగైనందుకు సంతృప్తి వ్యక్తం చేశారు

## అక్రమ జూద కార్యకలాపాలను సహించం

**ఆసిఫాబాద్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలో జూద కార్యకలాపాలపై కఠిన చర్యలకు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బుద్దే రవీందర్ ఆదేశాల మేరకు సీసీస్ బృందం ప్రత్యేక దాడులు నిర్వహించారు. కౌటాల మండలం, శీర్ష గ్రామ గుట్ట ప్రాంతంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి మొత్తంగా రూ. 19,180 నగదు, కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను కౌటాల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ జూద కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతుందన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అన్నారు. సిసిఎస్ పోలీసులు సిసిఎస్ ఎస్ఐ రాజు కందూరి, కానిస్టేబుళ్లు విజయ్, రమేష్ హెూంగార్డ్ శేఖర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

